# ఘనంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం**
**-ఎల్ ఎన్ ఆర్ యువసేన అధ్వర్యంలో వృద్ధులకి చేతి కర్రలు పంపిణీ**




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (ఆగస్టు 6)**

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను పేద్దేముల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకొనిజన్మదినవేడుకల్ని జరుపుకున్నారు.
ఎమ్మెల్యేమనోహర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎల్ ఎన్ ఆర్ యువసేన అధ్వర్యంలో ఎమ్ ఎన్ ఆర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చెసారు.అదేవిధంగా ఎల్ ఎన్ ఆర్ యువసేన,కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు సమక్షంలో వృద్దులకి 20 చేతి కర్రలు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్, గ్రామకమిటీ అద్యక్షులు నర్సిములు, బీసీ నాయకులు ఆనంద చారి సీనియర్ నాయకులు నసిర్,ప్రకాష్ రెడ్డి,ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు రాంరెడ్డి,సంగమేశ్వర్,నాగభూషణం,లొంకరాములు, సురేష్, విజయ్,సచిన్,వెంకట్,దేవ్యా సింగ్, శ్రీను,సంజీవ్,రాములు,వైద్యులుసుభాష్,ఐశ్వర్య, కావ్య, ఫజల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ తర్వాత సంతోషంగా మరియు ఆరోగ్యంగా జీవించడానికి సూచనలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

**(జనసముద్రం(ఆగస్టు 6))( రాజుపాలెం) నాయక్**

. ఒంటరిగా ప్రయాణించడం మానుకోండి.
మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణించండి.
రద్దీ సమయాల్లో బయటకు వెళ్లడం మానుకోండి.
అధిక వ్యాయామం లేదా నడకను మానుకోండి.
అధిక పఠనం, మొబైల్ వాడకం లేదా టీవీ చూడటం మానుకోండి.
అధిక మందులు వాడటం మానుకోండి.
సమయానికివైద్యులనుసందర్శించిక్రమంతప్పకుండా మందులు తీసుకోండి.
పదవీ విరమణ తర్వాత ఆస్తి లావాదేవీలకు దూరంగా ఉండండి.. ఎల్లప్పుడూ మీ ఐడి మరియు ముఖ్యమైన ఫోన్ నంబర్‌లను తీసుకెళ్లండి.
గతాన్ని మరచిపోండి మరియు భవిష్యత్తు గురించి ఎక్కువగా చింతించకండి.
మీకుసరిపోయేదితినండిమరియునెమ్మదిగానమలండి
.బాత్రూమ్ మరియు టాయిలెట్‌లో జాగ్రత్తగా ఉండండి.బాత్ రూమ్/టాయిలెట్ లోపల తలుపు లాక్ చేయవద్దు. బలమైన స్టూల్ లేదా కుర్చీపై కూర్చుని స్నానం చేయండి. నిలబడి స్నానం చేయడం మానుకోండి. ధూమపానం మరియు మద్యపానం మానుకోండి, అవి హానికరం.
మీ విజయాల గురించి గొప్పలు చెప్పుకోకండి..



పదవీవిరమణతర్వాతకొన్ని సంవత్సరాలు విస్తృతంగా ప్రయాణించండి, ఆపై రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించండి.మీ ఆస్తి మరియు ఆస్తుల గురించి అపరిచితులతో చర్చించకండి.మీ సామర్థ్యం మరియు ఆరోగ్యానికి అనుగుణంగా వ్యాయామం చేయండి.మీకు రక్తపోటు లేదా గుండె సమస్యలు ఉంటేహెడ్‌స్టాండ్‌లుమరియుకపలాభతిమానుకోండి. సానుకూలంగాఉండండిమరియుఅధికభావోద్వేగాలను నివారించండి. తిన్న వెంటనే నిద్రపోకండి.
.ఇతరులకుడబ్బుఅప్పుగాఇవ్వకండి.తరువాతితరానికి అయాచితసలహాఇవ్వడంమానుకోండి.ఇతరుల సమయాన్ని గౌరవించండి.. మీకు అవసరం లేకపోతేఎక్కువ సంపాదించడానికి ప్రయత్నించవద్దు
రాత్రి బాగా నిద్రపోవడానికి పగటి నిద్రలను నివారించండి.
మీ స్వంత స్థలం కలిగి ఉండండి మరియు ఇతరుల గోప్యతను గౌరవించండి.
వీలునామా తయారు చేసి మీ జీవిత భాగస్వామిని సంప్రదించండి.
మీ పదవీ విరమణ పొదుపును తదుపరి తరానికి ఇవ్వకండి. సీనియర్ సిటిజన్స్ గ్రూప్‌లో చేరండి, కానీ గొడవలను నివారించండి.
మీరునిద్రపోలేకపోతేఇతరులను ఇబ్బంది పెట్టకండి.
చెట్ల నుండి పువ్వులు కోయకండి.
రాజకీయాల గురించి చర్చించకుండా ఉండండి లేదా విభిన్న అభిప్రాయాలను అంగీకరించకండి.
మీఆరోగ్యంగురించి నిరంతరం ఫిర్యాదు చేయకండి.
మీ జీవిత భాగస్వామితో గొడవ పడకుండా ఉండండి, వారు మీ ప్రాథమిక మద్దతు.
ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరు అవ్వండి, కానీ గుడ్డి అనుచరులుగా మారకండి.
చిరునవ్వుతో ఒత్తిడి లేని జీవితాన్ని గడపండి. మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# దంపెట్ల శివారులో వ్యర్థాల కేంద్రాన్ని పరిశీలించిన హరీష్ బాబు.

**- శ్రీవెన్ టెక్నాలజీస్ కార్యకలాపాలపై మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు సమీక్ష.**
**- సురక్షిత వ్యవస్థ ఉండకపోతే చర్యలు ఖచ్చితంగా తీసుకుంటాం.**
**- పర్యావరణ భద్రతపై మౌనంగా ఉండే రోజులు పోయాయి!**
**- శాస్త్రీయ పద్ధతులే మార్గం - ప్రజలకు ముప్పు కలిగితే చర్యలు తప్పవు**
**- మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు.**



**బత్తలపల్లి,జనసముద్రం న్యూస్,ఆగస్టు 06 :-**

సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామశివారులోఏర్పాటుచేయబడినశ్రీవెన్‌టెక్నాలజీస్ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి సంబంధించిఇటీవల ప్రజల్లో తీవ్రమైన ఆందోళనలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం స్వయంగా ఈ ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భనలో హరీష్ బాబు, స్థానిక ప్రజలతో శ్రీవెన్ యాజమాన్య ప్రతినిధులతో సమావేశమై పర్యావరణ పరిస్థితులు,వ్యర్థాల నిర్వహణవిధానాలపైసమగ్రసమీక్షనిర్వహించారు.
అనంతరంఆయనమాట్లాడుతూ – ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకినెట్టేచర్యలనుఏమాత్రంఉపేక్షించం. పర్యావరణ భద్రతలు,ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం గౌరవంగా చూసే అంశాలు.ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ,శాస్త్రీయరీతికివిరుద్ధంగావ్యర్థాలనునిర్వహించడంఅసహనీయమైనపరిణామం.అని పేర్కొన్నారు.
ఇప్పటికే కేంద్రం వద్ద జరిగే వ్యర్థాల నిల్వ వ్యవస్థపై చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో తీవ్రమైన ఆందోళన నెలకొనిందని,ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి అశ్రద్ధతట్టుకోలేమన్నారు.కేంద్రాన్నిఅత్యంతశాస్త్రీయంగా, సురక్షితంగా నిర్వహించాల్సిన పూర్తి బాధ్యత యాజమాన్యంపై ఉంటుందని స్పష్టం చేశారు.అలాగే ఈ వ్యవహారాన్ని తక్షణమే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికార శాఖల ద్వారా పూర్తి స్థాయిలో విచారణ జరిపించేలా చర్యలు చేపడతామని హరీష్ బాబు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్,టిడిపిబత్తలపల్లిమండలకన్వీనర్‌నారాయణరెడ్డి,ఆకులేటి వీరనారప్ప,పోతుకుంట రాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నేత స్వర్గీయ గణపతి లక్ష్మణరావు 10వ వర్ధంతి కార్యక్రమాలు.

**జనసముద్రంన్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.06.**

విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ... అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబ సభ్యులు, అభిమానులు
గుడివాడ మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత, పట్టణ ప్రముఖులు స్వర్గీయ గణపతి లక్ష్మణరావు 10వ వర్ధంతి కార్యక్రమాలను కుటుంబ సభ్యులు మరియు జి ఎల్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.
ముందుగా కాకర్ల వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో సంతాప సభలో పలువురు పట్టణ ప్రముఖులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.
అనంతరం గుడివాడ పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల్లో 2024 – 25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులకు 36వేల ప్రోత్సాహక నగదు, బహుమతులను అందచేసి, పట్టణంలోనివృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.
అనంతరం జరిగిన సభలో ప్రజా ప్రతినిధిగా లక్ష్మణరావు చేసిన సేవలను మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే లక్ష్మీ రంగనాయకమ్మ కొనియాడారు. లక్ష్మణరావు జ్ఞాపకార్థం గత 10 సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను పట్టణ ప్రముఖులు అభినందించారు.
ప్రజా నాయకుడైన లక్ష్మణరావు స్మారకార్థం కరోనా సమయంలో మినహా గత ఏడేళ్లుగా 67 మంది ప్రభుత్వపాఠశాలలోచదివిన విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించినట్లు గణపతి శివ తెలియజేశారు. ఏడాది పొడుగునా క్రమం తప్పకుండా స్వర్గీయ లక్ష్మణరావు పేరు మీద వైద్య శిబిరాలు, సమాజ హిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే రంగనాయకమ్మ, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి,కాపు సేవ సమితి ఉపాధ్యక్షులు అద్దేపల్లి పురుషోత్తం, పట్టణ ప్రముఖులు అడపా పండు, లోయ రాజేష్, దుబా రాజేష్, కుటుంబ సభ్యులు గణపతి శివ, విజయలక్ష్మి, మెంటు గోవిందమ్మ,




జి ఎల్ ఆర్ యూత్ సభ్యులు గుణపర్తి సత్యం,తోట నాగేశ్వరరావు,సిరిగుడి శ్యాం,దేవా రమేష్,ఆకుల మణికంత, ఆకుల బాలు ఉంగరాల నవీన్ వడ్డాది సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**- సోషల్ మీడియా ద్వార శుభాకాంక్షలు తేలిపిన రేవంత్ రెడ్డి**
**- జన్మదినం రోజు ఆధ్యాత్మికంలో ఎమ్మెల్యే బిఎమ్ఆర్**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (ఆగస్టు 6)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా తాండూరు నియోజక వర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.
మంగళవారం నాడు మనోహర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు.అదేవిదంగా నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూరాష్ట్ర అభివృద్దికి తోడ్పాటు అందించాలని సంపూర్ణఆయురారోగ్యాలతోజీవించాలని ఆకాంక్షించారు.
మరోవైపు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన జన్మదినం రోజున ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారు.తమిళనాడు లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలేశ్వరుణ్ణి సతీమణి అరుణారెడ్డితో కలిసి దర్శించుకున్నారు.
దర్శనం అనంతరం గిరి ప్రదక్షిణ చేసి మొక్కు తీర్చుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోనం శెట్టి రవీంద్రకు నివాళులర్పించిన మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి




**రామాపురం జనసముద్రంన్యూస్ ఆగస్టు 6**

రామాపురం మండలం సరస్వతి పల్లెకు చెందిన టిడిపి కార్యకర్త బోనం శెట్టి రవీంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం టిడిపి కార్యకర్త బోనం శెట్టిరవీంద్రమృతదేహానికి నివాళులర్పించారు
అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు తెలుగుదేశం పార్టీ, మండిపల్లి కుటుంబం మీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు
ఆయన వెంట తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కుటుంబ సమేతంగా కంచి కామాక్షి అమ్మ వారిని దర్శించుకొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,ఆగష్టు 06:-**

కంచి కామాక్షి అమ్మ వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి,పివికేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,కుమార్తె వన్షూ,కుమారుడువియన్,కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి,ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.
ప్రత్యేకపూజలునిర్వహించినఅనంతరంతీర్థప్రసాదాలుఅందజేశారు.
అక్కడినుండి ఆలయ ప్రధాన అర్చకులు అయినటువంటి



శ్రీ నటరాజా శాస్త్రి ని ఆయన గృహంలో కుటుంబ సామెతంగ కలసి వారితో ఆశ్రీరవాదాలు తీసుకొన్నారు.

# పెంచికల్ పేట్ గ్రామంలో వరంగల్ శాస్త్రవేత్తల పంట పొలాల సందర్శన




**జనసముద్రం న్యూస్ 6 ఆగస్టు ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం పెంచికల్ పేట గ్రామంలో మంగళవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ వెంకట్ రెడ్డి ప్రధాన శాస్త్రవేత్త, బృందం ఏ డి ఏ శ్రీ డి.ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాల సందర్శన చేయడం జరిగింది.ఇందులోబాగంగామొక్కజొన్నపంటలోపోషకాల లోపం నల్ల తామర పురుగుల ఉధృతిని గమనించారు.
అదేవిధంగా పత్తిలో పేనుబంక, పచ్చదోమ తామర పురుగుల ఉధృతి ఉంది అని గమనించారు. ప్రస్తుతం బెట్ట పరిస్థితులలో పత్తిలో రసం పీల్చే పురుగుల బెడద ఎక్కువగా ఉన్నదని గుర్తించారు. వీటి నివారణకు ఆసిటమీప్రిడ్ 40 గ్రామ్స్ ఎకరానికి, థయామితక్సమ్ 40 గ్రామ్స్ ఎకరానికి నీమ్ ఆయిల్ తో కలిపి పిచికారి చేయాలి అన్నారు.
మొక్కజొన్నలో ఎరువుల యజమాన్యం చేపట్టాలని చెప్పారు. తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 400 గ్రామ్స్ ఎకరానికి పిచికారి చేయాలి అన్నారు. పెంచికలపేట గ్రామంలో మొక్కజొన్నలో పోషకాల లోపం గుర్తించడం జరిగింది, దీని నివారణకి గాను నత్రజని ఎరువులు మంచి పదను లో వేసుకోవాలి అదే విధంగా పై పాటుగా సూక్ష్మ పోషకాలైనటువంటి 19:19:19, లేదా మల్టీకే 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి, పిచికారీ చేసే టపుడు ఆకుల అడుగుభాగం పూర్తిగా తాడిసేలా జాగ్రత్త వహించాలి అలాగే సిఫారసు లేని బయో మందులను పిచికారీ చేయరాదు, ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకటరెడ్డి, డా. రాములు డా. పద్మజ, డా. మధు, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆది రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం రాజ్ కుమార్ ఎల్కతుర్తి ఏఈఓ తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ చూపించిన షాతో కాన్ కరాటే క్లబ్ విద్యార్థులు





**జనసముద్రం న్యూస్,మధురవాడ,విశాఖపట్నం,ఆగస్టు6**

జిల్లా సోర్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం గాజువాక లో నిర్వహించిన " జిల్లా స్థాయి కరాటే పోటీలందు సభ్ జానీయర్ , జూనీయర్‌డివిజన్ల లో కటా మరియి కుమిటె విభాగాల్లో విద్యార్థులు పతకాలు సాధించారని షోటోఖాన్ కరాటే అకాడమీచీఫ్‌కోచ్ బూర రాజేశ్వరరావు ( రాజు మాష్టరు) తెలియజేశారు.